# తండ్రి మనసు

సాటి మనిషిని
వంచించడానికి
చూసే లోకంలో
సాయపడే వాడు
ఎవడు?



రామకోటి భోంచేసి బయటి వరండా కి వచ్చేటప్పటికి ఒక వయోవృద్ధుడు ట్లి దగ్గర నిలబడి వున్నాడు, పొట్టిగా, పీ గా వుండి, ఒక చేత బట్టసంచీ, మరోచేత గొడ హా పుచ్చుకుని, చుట్టూ కలియజూస్తున్నాడు.

"ఎవరండీ?" అనడిగాడు రామకోటి

"రామకోటిగారిల్లు యిదేనండి?" నుదు పై చెమటను అంగవస్త్రంతో అద్దుకుంటూ ఆ గా డతను. అలసటతో వాడిపోయి వున్న ఆ డి ముఖాన్ని పరీక్షగా చూస్తూ "రండి, నేనే మ కోటిని" అంటూ ఓ కుర్చీని అతడివైపుగా రి పి తాను పడక కుర్చీలో కూర్చున్నాడు మ కోటి.

వృద్ధుడు నిస్త్రాణగా కుర్చీలో కు న్ని కాస్సేపు కళ్ళు మూసుకున్నాడు. "ఎవ ండీ మీరు? ఎప్పుడూ చూసిన జ్ఞాపకం వే!" అన్నాడు రామకోటి అతనెవరైనదీ గుర్తు చ్చు కునే ప్రయత్నం చేస్తూ. వృద్ధుడు కొద్దిగ అల సట తీరి తేరుకున్నట్లు నవ్వాడు.

"నాపేరు సుబ్బరామయ్యండీ. త్యం తండ్రిని, యాజలి నుండి వొస్తున్నాను" అ డు. రామకోటి ముఖం విప్పారింది. "అరెరె రా! చెప్పారు కారేం? ఊరినుండి యిటేనా రా ం? అదేమిటి సత్యానికి తెలీదా మీరు వస్త న్నట్లు గను? లేవండి స్నానం కానిచ్చి భోం స్తురు గాని" అంటూ హడావిడి పడిపోయాడు

వృద్ధుడు మౌనంగా అన్నీవిని వొద్దు రామకోటిగారూ! స్టేషన్‌లో అన్నీ కాని కునే యిలా వచ్చా. ఏనాడు ఊరొదిలిన పాన పోలేదు కాబట్టి కాస్త యిల్లు వెదుక టం ఇబ్బందయ్యింది. అంతే!" అన్నాడు.

"అబ్బెబ్బె. అలాఅంటే ఎలా! కొద్దిగా ఎంగిలి పడుదురుగాని లేవండి" అన్నాడు రామకోటి బ్రతిమాలుతున్నట్లు.

"వద్దండీ. ఇంతకీ నేనొచ్చిన పని జరిగి పోతే ఇంకొక గంటలో బాపట్ల దాకా సరాసరి బస్సువుందిట. అది అందుకుంటే తిరుగు ప్రయాణం సౌకర్యంగా ఉంటుంది నాకు" అన్నాడాయన.

రామకోటి ఆశ్చర్యపోయాడు. అంత దూరం నుంచి వచ్చి కొడుకును కలవకుండా వెళ తాడా యితను? అసలెందుకింత హడావుడిగా వొచ్చి వెళుతున్నట్లు? కొంపతీసి... కొంపతీసి... ఇంటి ధర యింకాస్త తక్కువకు బేరం చెయ్యా టానికి కాదుగద? ఈ ఆలోచన మెదడుకు తట్టగానే 'చెప్పండి' అన్నాడు రామకోటి ముక్త సరిగా.

"ఈ వయస్సులో నాకొక సమస్య వచ్చి పడింది రామకోటిగారు. ఎంతో ఆలోచించిన మీదట కేవలం మీరొక్కరే నాకు సాయపడగ లరని అనిపించి యిలా వచ్చాను" అన్నాడు సుబ్బరామయ్య ఊపోద్ఘాతంగా.

రామకోటి కుర్చీలో యిబ్బందిగా కదిలాడు. అతడిలోని వ్యాపారస్థుడి మనస్తత్వం నిద్రలే చింది. 'ముసలాడు ఏదో బేరం బాపతు కబు ర్లాడటానికే వచ్చాడు సుమీ' అనే అభిప్రాయం అతడిలో బలపడసాగింది.

"మీ సత్యం మాఅబ్బాయి అనంత్‌కి చదు వులో ఎంతో సాయం చేశాడండి. ట్యూషన్ ఫీజు క్రింద పైసా కూడా పుచ్చుకోలేదు. అతడు పట్టించుకుని చదువు చెప్పబట్టే మా అనంత్ మెట్రిక్, యింటరూ ఫస్టున పాసయ్యాడు. మాకు అందువల్లే సత్యం పట్ల ఎంతో అభి మానం! అందుకే యిల్లు..." అని యింకా చెప్ప బోతుంటే సుబ్బరామయ్య అడ్డుకుని "దాందే ముందిలెండి అది మానవధర్మం. సాటి మను షులతో సహజీవనం చేస్తూ ఆమాత్రం చెయ్యి టంలో గొప్పేముంది చెప్పండి". అన్నాడు తేలిగ్గా రామకోటి మనసులోనే "అమ్మ ముసిలాడా! మనవధర్మం గుడ్డూగూసూ అని పెద్ద పెద్ద మాటలు గుప్పించేస్తూ బేరాలాడటానికొచ్చావా!" అనుకున్నాడు అక్కసుగా.

"అదిగో! ఆవీధి మొదట్లో కనిపిస్తోందే ఆ యిల్లే అమ్మకానికి పెట్టానండీ! రేపు మాఘంలో పిల్ల పెళ్ళివుంది. కట్నకానుకలు, లాంచనాలూ

తడిసి మోపెడవుతుందని అంచనా!

ఆ యింటికి అరవైవేలు రొఖ్ఖం య మని వేస్తున్నారు. మీ సత్యం ఏనాడూ తెరిచి అడగలేదు, తాను కొంటాననీ, న వేల కంటే యివ్వలేననీ ఎంతగానో అడిగాడు పం. నరే కానీయ్, డబ్బు శాశ్వతమా! అతడ మా పిల్లాడికి చేసినదంతా డబ్బుతో వెల లేం కదా అని సమాధానపడి "సరేనన్నాను" కళ్ళ. ద్దాలు తుడిచి తిరిగి కళ్ళకి పెట్టు టూ అన్నాడు రామకోటి.

సుబ్బారామయ్య క్షణంపాటు ఆలో నలో పడటం చూచి తిరిగి అందుకున్నాడు రామ కోటి. "పదిహేనువేలు బయానా యి డు సత్యం. తక్కిన పాతికా మూడు తడ గా పెన్మెంటు మీద యిచ్చుకుంటానన్నాడు! మన సత్యం కదా, నరేనన్నాను. నిజానికి అ డికి ఎంతగానో నచ్చిందిట. పైగా అది నాయి మో! డబ్బుగురించి ఖరాఖండి మనిషిని కాకపో ని..." అంటూ ఎందుకైనా మంచిదని "ఈ కల లం లో అంత పెద్దకొంపని నలభైవేలకి మ్మే వెర్రివెధవ ఎవ్వడూ ఉండడనుకోండి. అదీ ఒక్కసారిగా కాకుండా కొనే మనిషి ను బట్టి మెల్లిమెల్లిగా! సరేలే మన మనిషి కదా అని" ఆగి సుబ్బారామయ్యపై తన వ టల ప్రభావం ఎలా వుందా అని కాబోల్ను రిచి చూచాడు రామకోటి.

"అది నిజమేలెండి! మా యిల్లు ట్టీ, అదీ మీరు ధర వాడికోసం తగ్గించారు బట్టీ వాడు ధైర్యం చేస్తున్నాడు. వాడికి యి కొనే అర్హత యింతకు ముందెక్కడిదీ! ఈ ష యింటిలోనే మిమ్మల్నొకటి అర్థించాలని చ్చా నండీ" నందేహిస్తున్నట్లు ఆగాడు సు రా మయ్య.

"నేననుకున్నదే జరిగేట్లుంది. ఇం స్త తగ్గించమని కాళ్ళావేళ్ళా పడటానికే యి గా వచ్చింది" అనుకున్నాడు రామకోటి

"రామకోటిగారూ! దయచేసి... దయ సి మీరు మా సత్యానికి మీ యిల్లు రి రు చెయ్యకండి. మీకు పుణ్యముంటుంది. నా డికి మాత్రం మీయిల్లు అమ్మకండి" ళ్ళ వీళ్ళ పర్యంతమై ముందుకు జరిగి రావ టి చేతులు అర్థిస్తున్నట్లు పుచ్చుకున్నాడ సు. అతడి ముఖంలో దైన్యం ఉట్టిపడుతోంది. మ కోటి ఈ హఠాత్పరిణామానికి అప్రతి డై



# శ్రీదేవి మురళీధర్

చూస్తుండి పోయాడు మాటాపలుకూ లేకుండా.

"యివి చేతులు కావు బాబూ! మీరు పిల్ల లుగలవాళ్ళు. నాకున్న ఆశా, ఆలంబనా సత్యం ఒక్కడే! వాడిక్కడ ఈ యిల్లు కొంటే, వాడిని వదిలి నేనెక్కడ ఉంటాను? ఎలా ఉంటాను? నేనేమైపోవాలో చెప్పండి" తనలోతానే గొణు క్కుంటున్నట్లు అన్నాడా వృద్ధుడు.

రామకోటి మెదడు సుషుప్తిలోకి జారి, అతడి మనసు మేలుకున్నది. ఎదుటి మనిషి వేదనకు స్పందించటం మొదలుపెట్టిన అతడి కళ్ళు చెమర్చాయి.

"అబ్బే, అలాగంటారేమిటి సుబ్బరామయ్య గారూ! సత్యం యిల్లు కొంటే మీరూ హాయిగా కొడుకుతో పాటే వచ్చివుండొచ్చు కదా!" అను నయంగా అన్నాడు.

సుబ్బరామయ్య నవ్వాడు. "నేనింక బ్రతి కనన్నాళ్ళు బ్రతకనండి. పుట్టిపెరిగిన ఊరు..." సొంతవూరు, కన్నతల్లి, అననే అన్నారు! జన్మ నిచ్చిన గడ్డ, తల్లి ఒడిలాంటి ఆ ఊర్ని నా ఊపిరి ఉన్నంతదాకా వదిలి రాలేను. అది నాచాదస్తమే అనుకోండి. ఏడంతస్తుల మేడ కాకపోయినా నాపెంకుటింటి నీడలోనే నేను తృప్తిగా కనుమూయాలి! నా స్వార్థమే అనండి, యింకేదైనా అనండి.

సత్యం చదువుకోసం ఉన్న మాగాణీ మూడెంతులు అమ్మేశాను. వాడు చదువులో ఎక్కువచ్చాడు, నాకది సంతోషమే!

నేను రెక్కల్లో ఓపికున్నంత వరకూ పొలం చాకిరీ చేశాను. ఇప్పుడు శక్తి ఊడిగాక దగ్గ రుండి చేయించుకుంటున్నాను. నాకు బాగ తెలిసిన వృత్తి వ్యవసాయమే!

ఇక సత్యానికా పట్నం మోజు జాస్తి! అందు కే నాతో పోట్లాడి మూడేళ్ళపాటు యిక్కడ మంది పంచన ఉండి, సరైన ఉద్యోగం దొరక్క, ట్యూషన్లతో కాలక్షేపం చేస్తూ వచ్చాడు. ఇంత దాకా వాడికి తగిన ఉద్యోగం ప్రాప్తించలేదు. వాడిలాంటి నిరుద్యోగులు సందుసందుకీ వంద లమంది వున్నారని ఎంతచెప్పినా వీడు అనా డు అర్థం చేసుకోలేదు. ఏదో గొప్ప ఆఫీసరై పోతానని "ఆశపడ్డాడు వెర్రి తండ్రి!" గతాన్ని మననం చేసుకుంటూ చెబుతున్నాడు సుబ్బరా మయ్య.

"అవును. అప్పుడే, ఆరోజుల్లోనే మాకు సత్యం పరిచయమైంది ఎంత ప్రయత్నించినా

"అతడికి మంచి నిలకడైన ఉద్యోగం యిప్పిచలేకపోయాము" బాధగా అన్నాడు రామకో

అతడి వంక చూస్తూ అన్నాడు సుబ్బ మయ్య "ఏదో తంటాలుపడి బాపట్ల జ్యూ యర్ కాలేజీలో వాడికో లెక్చరరు ఉద్యోగ యిప్పించకోలేకపోతానా అని నాధైర్యం! నా టుకు నాకు ఆ నమ్మకం వుందండీ! యా లితో వుంటూ రోజూ బాపట్ల వచ్చిపోతుం డు. అంతా సజావుగా జరిగిపోతుందప్పుడు

ఇక్కడ యిల్లు కొని, వచ్చివుండి, ఆ త వాత ఉద్యోగప్రయత్నాలు తెరిగి చెయ్యా అది దొరకాలి! ఇక్కడి ఖర్చులు విపరీత వచ్చే నాలుగు రాళ్ళూ బొటాబొటిగా సరి తాయి! మిగిలి చచ్చేదేముంది చెప్పండి!"

"అదీ నిజమే!" సాలోచనగా అన్నా రామకోటి.

"అసలు విషయమేమిటంటే ఈ యిల్ల నటానికోసమని అక్కడ యాజలిలో మా స్వం యిల్లు అమ్మేద్దామని గొడవ పెడుతున్నాడం సత్యం! వాడు అముక్క అనగా విని నసే అమ్ముతానన్నట్లు అనిపించి చిత్తక్షోభ అను వించానండి" అంటోంటే ఆ వృద్ధుడి కం గద్గదమై శరీరం పండుటాకులా వణి . అనునయింగా అతడి చెయ్యి నిమిరాడు మ కోటి, "ఊరుకోండి ఏదో కుర్రతనం"

"నేనున్నంత కాలం ఆ యిల్లు ఉండాల్సిందే! నా తర్వాత వాడి యిష్టం పలైనా ఒక తండ్రిగా వాణ్ణి నిలకడ చోట నిలబెట్టగలిగితే నాబాధ్యత నెరవేరి ర్థుడినైనట్లే, ఏమంటారు?"

రామకోటి ఏకీభవిస్తూ "మంచిమాట ! ఏతండ్రి బాధ్యతైనా అదేసుమండీ! మరి నా కూడా పదిహేనువేలు యిచ్చి మరీ వెళ్ల " అని అంటోండగా

"అహహ. దాని గురించి మీరేమీ చుకోకండి. ఆ డబ్బు మీరు తెరిగి ల్సిన అవసరం ఏమాత్రం లేదు. కొంటా కొనకపోవటం మాతప్పు. మీరు మాకు మేమీ లేనట్లే. మీరు మాత్రం వాడికి రిజిష్టరు చెయ్యనని నాకు మాటివ్వండి అదే చాలు.

"సత్యం కోసం మిరు చెయ్యగల న సాయం అదొక్కటే! నేనిలా రావటం ఉ కాదనుకోండి. కానీ ఏం చేసేది? గ రం లేక..." రుద్ధకంఠంతో ప్రాదేయపూర్వకంగా చేతులు జోడించాడు సుబ్బరామయ్య.

కొద్ది నిముషాల క్రితమే తాను ఆ తండ్రి ఆవేదనను ఎలా అపార్థం చేసుకున్నాడో గుర్తొచ్చి రామకోటి తన అల్పత్వానికి తానే సిగ్గుతో కుంచించుకు పోయాడు.

"సుబ్బరామయ్య గారూ! మీరిహ నిశ్చింతగా వుండండి లేవండి. నామాట మన్నించి భోంచేసి కాస్త విశ్రాంతి తీసుకోండి. రాత్రి బండికి వెళ్దురుగాని. నేనేవచ్చి స్వయంగా ఎక్కిస్తాను, కాదనకండి, లోపలికి పదండి" అంటూ సాదరంగా లోపలికి దారితీశాడు రామకోటి.

పుట్టెడు బరువు దిగిపోయినంత తేటగా విప్పారింది ఆ వయోవృద్ధుడి ముఖం.

భార్యకు వడ్డించమని పురమాయించి, అతిథి భోంచేస్తూండగా బీరువాలో దాచిన బయానా డబ్బు పదిహేనువేలూ తీసి సుబ్బరామయ్య చేతిసంచిలో ఉంచి నిట్టూర్చాడు రామకోటి.

సాటి మనిషికి సాయపడటం వల్ల కలిగే అనిర్వచనీయమైన సంతృప్తితో అతడి మనసు నిండిపోయింది!







